www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 7 ఆగస్టు 2024
5
వైఎస్ఆర్

వైవీయూ విసిని కలిసిన పిచ్చయ్య చౌదరి

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగివేమన విద్యాలయం విసి ఆచార్య కె. కృష్ణారెడ్డిని ఉమ్మడి ఏపి ఇంటర్మీడియట్ విద్యా మండలి రిటైర్డ్ సంయుక్త కార్యదర్శి అటవిర్తి పిచ్చయ్య చౌదరి మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తన రచన అయినా పర్యాటకం పుస్తకాన్ని విసికి అందజేశారు. తన రచనల గురించి వివరించారు. విశ్వవిద్యాలయాభివృద్ధి, విద్యార్థులకు ప్రయోజనకరమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. విశ్వవిద్యాలయం పట్ల సమగ్ర అవగాహన ఉన్న వ్యక్తి నియామకం కావడం సంతోషాన్నిస్తోందన్నారు. అలాగే వైవీయూ పూర్వ విద్యార్థి ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ ప్రొఫెసర్ బి.జగన్మోహన్ రెడ్డి నూతన విసి ఆచార్య కృష్ణారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

జడ్‌పిలో పనుల పందేరం!

రూ.5.10 కోట్లతో అభివృద్ధి పనులు

జడ్‌పిటిసికి రూ.10 లక్షలు కేటాయింపు

ఐసిడిఎస్ విభాగంలో పనులకు మొగ్గు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా పరిషత్‌లో పనుల పందేరం నడుస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల ముంగిట జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో ఎన్నిక జరిగే వరకు వైస్ చైర్మన్‌గా ప్రొద్దుటూరు జడ్‌పిటిసి శారద వ్యవహరిస్తున్నారు. జడ్‌పి చైర్మన్ రాజీనామా చేసిన ఆర్నెల్లలోపు పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారం చైర్మన్ ఎన్నిక నోటిఫికేషన్ వెలువడాల్సి ఉంది. ఈ ఏడాది డిసెంబర్‌లోపు కొత్త చైర్మన్ ఎన్నిక వ్యవహారాన్ని పూర్తి చేయాల్సి ఉంది. వైసిపి ఐదేళ్ల పాలనలో ఎటువంటి అభివృద్ధి పొందని జడ్‌పిటిసిలు తీవ్ర అసంతృప్తి సెగలతో రగిలిపోతున్న సంగతి తెలిసిందే. అసంతృప్తులను చల్లబరిచేందుకు భాగంగానే అభివృద్ధి పనుల పందేరాన్ని తెరపైకి తెచ్చారని చర్చ నడుస్తోంది. ఇటీవలి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఒ జనరల్ ఫండ్స్ కింద సుమారు రూ.ఎనిమిది కోట్ల మేర నిధులు ఉన్నాయని, అభివృద్ధి పనులకు కేటాయిస్తామని పేర్కొన్నట్లు సంగతి తెలిసిందే. రానున్న ఆర్నెల్ల పలువురు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. జడ్‌పి వ్యవహారిక చైర్మన్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యం ఉత్కంఠను కలిగిస్తోంది. ఇటువంటి ఉత్కంఠ పరిస్థితుల నేపథ్యంలో జడ్‌పి చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో వైసిపి జడ్‌పిటిసీల్లో నెలకొన్న అసంతృప్తి సెగలు ఎక్కడ బెడిసి కొడతాయోనని భయంతో పనుల పందేరానికి తెరతీసినట్లు సమాచారం. ఉమ్మడి కడప జిల్లాలో 51 మంది జడ్‌పిటిసిలకు ఒక్కొక్కరికీ రూ.10 లక్షల చొప్పున రూ.5.10 కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. పలువురు జడ్‌పిటిసిలు ఏయే పనులకు ఏమేరకు కేటాయింపులనే అంశంపై జిల్లా పరిషత్ కు చేరుకుని చేర్పులు, మార్పులు చేసుకుంటున్న వైనం కనిపిస్తోంది. ఐసిడిఎస్ డిపార్టుమెంట్ పరిధిలోని అంగన్వాడీ భవన నిర్మాణాలు, గ్రావెల్ రోడ్లు ఇతర పనులకు సంబంధించిన పనులపై పలువురు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. జడ్‌పి జనరల్ ఫండ్స్ కేటాయింపు వ్యవహారం ఇలా ఉండగా జనరల్ ఫండ్స్ ఉన్నంత మాత్రానా సరిపోదని, ప్రభుత్వ అప్రూవల్ పొందిన అనంతరం నిధులు ఖాతాలో జమవుతాల్సి ఉందని, తమ ప్రభుత్వ హయాంలో ఇటువంటి సమస్య నెలకొన్న కారణంగానే ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేక పోయామనే వాదన వినిపిస్తుండడం గమనార్హం. ప్రస్తుత రాష్ట్రంలో కూటమి సర్కార్ అధికారం చేపట్టిన నేపథ్యంలో వైసిపి జడ్‌పిటిసిలు పనులు చేయడంతోనే సరిపోదని, చేసిన పనులకు సంబంధించిన చెల్లింపుల సమస్య ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరికలు వినిపిస్తుండడం గమనార్హం.

డయేరియాపై అప్రమత్తంగా ఉండాలి

-డిఎంహెచ్ఒ నాగరాజు

వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ నాగరాజు

ప్రజాశక్తి-కాశినాయన

గ్రామాలలో డయేరియా కేసులపై అప్రమత్తంగా ఉండాలని, వాటిని గుర్తించి వెంటనే నివేదిక పంపాలని డిఎంహెచ్ఒ నాగరాజు పేర్కొన్నారు మంగళవారం ఆయన మండల కేంద్రమైన నరసాపురంలోని ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న రికార్డులు అన్ని పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు అనంతరం ఆయన ఆశాల సమావేశంలో పాల్గొన్నారు గ్రామాలలోని ప్రతి గర్భిణిని రిజిస్టర్ చేయాలన్నారు. బిసిజి వ్యాక్సినేషన్ వందశాతం పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఒ రమేష్‌రెడ్డి, ఎఎంఒ వెంకటరెడ్డి, మండల వైద్యాధికారి ప్రశాంతి, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **కలసపాడు :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి నాగరాజు తెలిపారు. మంగళవారం కలసపాడు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించి వారికి తగిన సూచనలు ఇచ్చారు . క్షయ వ్యాధి రాకుండా పెద్దలకు ఇచ్చే బిసిజి ఇంజక్షన్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అందరూ కష్టపడి పనిచేసి లక్ష్యాలను అధిగమించాలని అన్నారు.

మాట్లాడుతున్న జడ్జి బాబాఫక్రుద్దీన్

విభిన్నప్రతిభావంతులకు ఉచిత న్యాయసేవలు

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ (డిఎల్ఎస్ఎ) దృష్టికి తీసుకురావాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. మంగళవారం జిల్లా న్యాయ సేవ అధకార సంస్థ ఆధ్వర్యంలో సికె దిన్నె మండలం ప్రకాశంపల్లెలోని ఆశా నిలయంలో 'సెన్సిటైజేషన్, న్యాయ విజ్ఞాన సదస్సు' నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయం న్యాయ సేవాధికార సంస్థ పథకం, 2015 గురించి వివరించారు. విభిన్న ప్రతిభావంతులైన పిల్లల పట్ల ఎలాంటి వివక్షత చూపరాదని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు వచ్చేవరకు వీరికి ఉచిత విద్యను అందించాలన్నారు. విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు న్యాయ సేవలు ఉచితంగా అందిస్తారని పేర్కొన్నారు. అనంతరం వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డిజబుల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆర్. వి. కృష్ణ కిషోర్, డిస్టిక్ ప్రొబెషన్ ఆఫీసర్ జి చెన్నారెడ్డి, డిప్యూటీ డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ రాజగోపాల్ రెడ్డి, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి సునీత, ఆశా నిలయం హెడ్మాస్టర్ సిస్టర్ డోలీ మాత్యు, వైద్యాధికారులు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ సీక్రెట్ దిన్నె పోలీస్ స్టేషన్ సి నాగరాజు, ఆశా నిలయం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు జాతీయ చేనేత దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - కడప : జాతీయ చేనేత దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా చేనేత మరియు జౌళీ శాఖ అధికారి జి. నాగరాజారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం 9 గంటలకు స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్‌నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న గాంధీ విగ్రహం వరకు జాతీయ చేనేత దినోత్సవ ప్రాధాన్యతపై స్లోగన్స్‌తో ప్లకార్డులతో ర్యాలీని నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీటింగ్ హాలులో జాతీయ చేనేత దినోత్సవం పై సమావేశం ఉంటుందని, అక్కడే ఎగ్జిబిషన్ అండ్ సేల్స్ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

కవిత్వమే కె.శివారెడ్డి ఊపిరి

ప్రజాశక్తి - కడప అర్బన్ : ప్రముఖ విప్లవ కవి కె.శివారెడ్డి 81వ పుట్టినరోజు కార్యక్రమం మంగళవారం వైవీయూ ఆధ్వర్యంలో సి.పి. బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయపరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ కె.శివారెడ్డి విప్లవకవిత్వానికి వచన కవిత్వాన్ని వాహికగా స్వీకరించినా వారి కవితలు సుదీర్ఘంగా ఉంటాయన్నారు. సామాజిక అంశాల్ని ఆయన పదేపదే ఆలోచించి అక్షరాలుగా మలచారన్నారు. ఆయన సాంస్కృతిక రంగంలో కవిత్వాన్ని ఆయుధంగా చేసి సామాజిక విధ్వంసాలమీద ఎక్కు పెట్టారన్నారు. ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని, కొత్త ఊపిరితో సరికొత్త ఊపుతో కవిత్వాన్ని శ్వాసించినా, నేడు ఆధునిక కవిత్వాన్ని శాసిస్తున్న మహాకవి శివారెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్ ఎం.మౌనిక, సిబ్బంది నీలకంఠేశ్వర్, సుమతి, హరి, పాఠకులు అనిల్, షేక్. షావల్లి, ప్రసాద్, రేవంత్, శ్రీకర్, చరణ్‌కుమార్ పాల్గొన్నారు.

విచారణ అధికారి దృష్టికి తీసుకురావాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : కడప జిల్లా ఎన్‌జిఒలు సహకార గృహ నిర్మాణ సంస్థ అపార్ట్‌మెంట్‌లో కానీ, స్థలాల కేటాయింపులో కానీ అన్యాయం జరిగినట్లయితే విచారణ అధికారి దృష్టికి తీసుకురావాలని ఎపి పభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి రఘురామ నాయుడు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. అధ్యక్షులు కొత్త పద్ధతులు తీసుకువచ్చి అవకతవకలకు పాల్పడ్డారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సం ఘం విన్నపం మేరకు ప్రస్తుత ప్రభుత్వం స్టే ఉపసంహరించి ప్రొద్దుటూరుకు చెందిన డిఎల్‌సిఒ సురేష్ కుమార్‌ను విచారణ అధికారిగా నియ మించందన్నారు.

కుక్కల కోసం వేట

ప్రజాశక్తి - కడప అర్బన్ : రామరాజుపల్లెలో కుక్కలు ముగ్గురు చిన్నారులను గాయపర్చిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి చర్యలు చెప్పట్టాలని ఆదేశించారు. నగరపాలక సిబ్బంది రామరాజు పల్లెలో బృందాలుగా ఏర్పడి కుక్కల కోసం జల్లెడ పట్టారు. 12 కుక్కలను మత్తు ఇచ్చి బంధించారు. మూడు రోజుల పాటు ఇదే ప్రాంతంలో ఉండి కుక్కల బెడద లేకుండా చూస్తామని నగరపాలక సంస్థ సిబ్బంది తెలిపారు.

కెసి కాల్వలోకి మురుగునీరు వదిలితే చర్యలు

ప్రజాశక్తి-చెన్నూరు : కెసి కాలువలోని మురుగునీరు వదిలితే చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నీటి పారుదల శాఖ ధికారితో కలిసి స్థానిక రాజుల కాలనీ నుంచి జాతీయ రహదారి వరకు కెసి ఉపకాలువకు ఇరువైపులా ఉన్న నివాసాల యజమానులను హెచ్చరించారు. ప్రతి ఇంటికి నీటి సంపులు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. కెసి ఉపకాలవలో నీళ్లు కలుషితమవుతున్నందున గ్రామాల దిగువ ప్రాంత ప్రజలు, రైతులు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. గతంలో ఈ విషయంపై యజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు.

ప్రజలకు సూచనలిస్తున్న పంచాయతీ కార్యదర్శి

నూతన పాలసీ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మేనేజర్లు

యువత కోసం ఎల్ఐసి నూతన పాలసీలు

ప్రజాశక్తి - కడప అర్బన్

దేశంలోని 18-45 సంవత్సరాల వయసున్న యువత అవసరాలకు అనుగుణంగా ఎల్ఐసి కొత్తగా యువ టర్మ్ పాలసీ, యువ డిజి టర్మ్ పాలసీ, యువ క్రెడిట్ లైఫ్ పాలసీ, యువ డిజీ క్రెడిట్ లైఫ్ పాలసీలను మంగళవారం ప్రారంభించిందని కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ రవికుమార్ తెలిపారు. మంగళవారం ఎల్ఐసి కార్యాలయంలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో తొలిరోజే అన్ని బ్రాంచిలలో, సాటిలైట్ ఆఫీసుల్లో మంచి స్పందన లభించిందన్నారు. ఈ పాలసీలను టర్మ్ పాలసీలుగా, క్రెడిట్ లైఫ్ (మార్టగేజ్) పాలసీలుగా అందిస్తున్నామని చెప్పారు. తక్కువ ప్రీమియంతో, రూ.5 కోట్ల గరిష్ట బీమా మొత్తంతో ఆన్‌లైన్, ఆఫ్ లైన్ పద్ధతిలో అందుబాటులో ఉంటాయన్నారు. ప్రీమియం చెల్లింపు వ్యవధి 15 ఏళ్ల నుంచి, 40 సంవత్సరాల వరకు ఎంచుకోవచ్చని అన్నారు. గరిష్ట మెచూరిటీ వయసు 75 ఏళ్లకు మించరాదని అన్నారు. సింగిల్ ప్రీమియం, సంవత్సర, అర్ధ సంవత్సర కంతుల్లో ప్రీమియం చెల్లించవచ్చని పేర్కొన్నారు. నేటి యువత ఇఎంఐలు కడుతూ హౌస్ లోన్, కార్ లోన్ తీసుకోవడం పరిపాటిగా మారిందని వీరికి ఈ పాలసీలు కొలాటరల్ సెక్యూరిటీగా పనికొస్తాయన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ శ్యామ్ సుందర్ రావ్, సేల్స్ మేనేజర్ సాల్మన్ రాజు, ప్రోడక్ట్ మేనేజర్ రామకృష్ణ, ఇతర మేనేజర్లు సత్య ప్రసాద్, రాము నాయక్, సంఘాల ప్రతినిధులు చంద్రపాల్ , రఘునాథ రెడ్డి పాల్గొన్నారు.

'భోజనం' నాణ్యతగా ఉండాలి

ప్రజాశక్తి-కాశినాయన

మండలంలోని మధ్యాహ్న భోజనాలలో ఎక్కడ కూడా రిమార్కులు ఉండకూడదని మండల విద్యాశాఖ అధికారి నిర్మల తెలిపారు మంగళవారం ఆమె మండల పరిధిలోని అంబవరం ఎంపిపిఎస్ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా పాఠశాలలోని రికార్డులన్నీ పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పిల్లలతో కలిసి ఆమె అన్నం తిన్నారు. అనంతరం వంట ఏజెన్సీలకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు

ఆర్‌డికి పూలమొక్కను అందజేస్తున్న ఎన్‌జిఒ నాయకులు

ఆర్‌డిని కలిసిన ఎన్‌జిఒ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప రీజినల్ డైరెక్టర్ అఫ్ హెల్త్ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శ్రీనివాసులును మంగళవారం ఎపి ఎన్‌జిఒ జిలాల అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి డి. రవికుమార్, మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సిబ్బందికి, అన్ని కేడర్లకు వారి సీనియార్టి ప్రకారం ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్‌డిని కలిసిన వారిలో జిల్లా నాయకులు శ్రీను, బాలపుల్లయ్య, సిటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి సైలెశ్వేర్ రెడ్డి, సిటీ ఉపాధ్యక్షులు పద్మనాభం, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు జ్యోతి, ఉమెన్ వింగ్ నాయకులు గౌరీ, సుహాసిని, నిర్మల ఉన్నారు.

విద్యారంగ సమస్యలపై ఉద్యమాలు

- పిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సి.పి.నాగేంద్ర

ప్రజాశక్తి - కడప



ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను తక్షణం పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాలు చేస్తామని పిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సి.పి. నాగేంద్ర డిమాండ్ చేశారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటిని వెంటనే ప్రస్తుత ఎన్‌డిఎ ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమలు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న మెస్ ఛార్జీలను తక్షణం విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా వసతి గృహాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల పై వెంటనే ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి స్పందించి అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

హోరాహోరీగా క్రికెట్ మ్యాచ్‌లు

తలపడుతున్న కృష్ణా, శ్రీకాకుళం జట్లు

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ అండర్ -19 గ్రూపు బి అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లోభాగంగా వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో కృష్ణా, శ్రీకాకుళం జట్ల మధ్య మ్యాచ్ ఉత్కంఠగా సాగుతోంది. మొదటి ఇన్నింగ్స్‌లో కృష్ణా జట్టు 219 పరుగులు చేసింది. రెండు వికెట్ల నష్టానికి 34 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 43.0 ఓవర్లలో 137 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులోని సుశాంత్ 27, రోహిత్ కుమార్ 23 పరుగులు చేశారు. కృష్ణా జట్టులోని యశ్వంత్ 4, సాయి ప్రకాష్ 2, గీత్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన కృష్ణా జట్టు రెండవ రోజు ఆట ముగిసే సమయానికి 37.0 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 122 పరుగులు చేసింది. ఆ జట్టులోని ధనుష్ 56 పరుగులు చేశాడు.

కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలోచిత్తూరు వెస్ట్ గోదావరి జట్ల మధ్య మ్యాచ్ హోరాహోరీగా సాగుతోంది. మొదటి ఇన్నింగ్స్‌లో వెస్ట్ గోదావరి జట్టు 262 పరుగులు చేసింది. 3 వికెట్ల నష్టానికి 99 పరుగుల ఓవర్ నైట్ కోరుతూ రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు తన మొదటి ఇన్నింగ్స్ లో 83.0 ఓవర్లలో 288 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని హర్ష సాయి రెడ్డి 102 పరుగులు (సెంచరీ) చేశాడు. లోహిత్ లక్ష్మీనారాయణ 58 పరుగులు చేశాడు. వెస్ట్ గోదావరి జట్టులోని డి యశ్వంత్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 5 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్ట్ గోదావరి జట్టు రెండవ రోజు ఆట ముగిసే సమయానికి 24.0 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 76 పరుగులు చేసింది. ఆ జట్టు లోని ప్రణీత్ పవన్ 34 పరుగులు చేశాడు.

కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో నెల్లూరు జట్టుకు చెందిన బౌలర్ ఎస్.ఎస్. హమీద్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి ఒకే ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు తీసుకొని రికార్డు సృష్టించాడు. కడప జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 347 పరుగులు చేసింది. నెల్లూరు జట్టుకు చెందిన ఎస్.ఎస్. హమీద్ 23.4 ఓవర్లు బౌలింగ్ వేసి అందులో 5 ఓవర్లు మేడిన్ వేసి 83 పరుగులు ఇచ్చి 9 వికెట్లు తీసుకోవడం విశేషం. వికెట్ నష్టపోకుండా 6 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన నెల్లూరు ఆట ముగిసే సమయానికి 78.1 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 334 పరుగులు చేసింది. ఆ జట్టులోని మన్విత్ రెడ్డి అద్భుతంగా బ్యాటింగ్ లో రాణించి 134 పరుగులు (సెంచరీ) చేశాడు. ఎస్.ఎస్. అమీద్ 66, కారుణ్య 64 పరుగులు చేశారు. కడప జట్టులోని ధీరజ్ కుమార్ రెడ్డి 3 వికెట్లు తీసుకున్నాడు.

కిల్కారి సేవలపై అవగాహన

ప్రజాశక్తి-కడప అర్బన్ : మాతృ, శిశు మరణాలు సంభవించకుండా కిల్కారి (చిన్నారి చిరునవ్వు)పై అవగాహన అవసరమని వైద్యాధికారి శ్రావణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరత్నమ్మ పేర్కొన్నారు. మంగళవారం అంగాడి వీధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యకర్తలకు, ఆశాలకు ఆశా డే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు 12వ వారం నుంచి ప్రసవం అయ్యే వరకు, ప్రసవం అయిన తరువాత బిడ్డకు ఒక సంవత్సరం వచ్చే వరకు అందంచే సేవలనే కిల్కారి సేవలంటారన్నారు. 72 వారాలకు 72 సార్లు ఫోన్‌ద్వారా గర్భిణులు, తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పోషక విలువలకు, కుటుంబ నియంత్రణ పద్ధతులు, వ్యాధి నిరోగక టీకాల గురించి వివరించారు. ప్రతి గర్భిణీ తమ ఎఎన్ఎం వద్ద పేర్లు నమోదు చేసుకో వాలన్నారు.

కళాశాలలో 'భోజనం' అమలు చేయాలని నిరసన

ప్రజాశక్తి కడప అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం కళాశాల భోజనం ఏర్పాటు చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం కడప నగరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం పథకం తిరిగి కొనసాగించాలంటూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం పథకాన్ని కళాశాలల్లో పూర్తిగా రద్దు చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద, బడుగు, బలహీన విద్యార్థులు కళాశాలలకు సమయానికి ఉదయం గంట,రెండు గంటల ముందే ఇంటి నుంచి బయలుదేరతారని పేర్కొన్నారు. తిరిగి ఆలస్యంగా ఇల్లు చేరుతుంటారని తెలిపారు. బస్సులు సమయానికి లేకపోవడం, కొన్నిసార్లు హడావుడిలో ఇంటి వద్ద ఉదయం అల్పాహారం తీసుకోకుండానే కళాశాలకు వెళుంటారని చెప్పారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు మణికంఠ, నాయక్, హేమంత్, సురేంద్ర, అశోక్,అల్లాబకాష్, శ్రీనివాసులురెడ్డి, హరి,నరేష్, శ్రీను, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బిసి వెల్ఫేర్ అధికారికి సన్మానం

ప్రజాశక్తి - కడప సిటీ : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బిసి సాంఘీక సంక్షేమ జిల్లా అధికారి భారతకుమార్ రెడ్డిని మంగళవారం బిసిసంఘం కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిసి హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను, బిసి భవన్ నిర్మాణం పూర్తయిన సందర్భంగా త్వరలో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. అందుకు అధికారి సానుకూలంగా స్పందించారు. ఆయన్ను కలిసిన వారిలో అధ్యక్షులు బత్తల లింగమూర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మూలకాని త్రివిక్రమ్ యాదవ్, జిల్లా ట్రెజరర్ ఎం శ్రీనివాసులు, ముఖ్య సలహాదారులు ఎస్ ఖాదర్ బాషా, జిల్లా యువజన అధ్యక్షులు సిఆర్ఐ సునీల్ జయంత్, ఉపాధ్యక్షులు కళ్యా సుధాకర్, ఆర్లగంగయ్య, వెంకటేశ్వర్లు, పల్లా నరసింహారావు పాల్గొన్నారు.

అల్లర్లకు పాల్పడవద్దు

ప్రజాశక్తి-కాశినాయన : మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే స్కూల్ కమిటీ చైర్మన్ ఎన్నికలలో ఎవరు అల్లర్లకు పాల్పడవద్దని తెలుగుదేశం పార్టీ కాసునాడ మండలం లీడర్ రవీంద్రారెడ్డి (హోండా) పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో ఎక్కడ ప్రజలకు కానీ, అటు ఉపాధ్యాయులు కానీ ఇబ్బందులు కల్గించకుండా టిడిపి నాయకులు పద్ధతిగా నిక్కచ్చిగా ఎన్నికలలో పాల్గొని మన వారిని గెలిపించుకోవాలని ఆయన కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నికల్లో భాగస్వామ్యం చేసి మనం ఓటు వేయించుకొని గెలవాలన్నారు.

హెల్మెట్ లేకుండా బైకులు నడపొద్దు

ప్రజాశక్తి - కడప అర్బన్ : బైక్ ప్రమాదాలను నివారించడానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించడంపై అవగాన ర్యాలీని డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.క్రిష్ణ మూర్తి ప్రారంభించారు. షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ సంస్థ సహకారంతో కడప సంధ్య సర్కిల్‌లో బైక్ రైడర్స్‌కు హెల్మెట్ సంబంధించిన అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా బైకులను నడిపితే ప్రమాదాలు ఎలా సంభవిస్తాయో.. వాటిని ఎలా నివారించాలో ప్రజలకు వివరించారు. ప్రమాదాల నివారణకు హెల్మెట్ మాత్రమే శ్రీరామ రక్ష అంటూ అందరికి తెలిసేలా షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ ఉద్యోగులు ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించ కుండా బైక్‌లు నడుపుతున్న దాదాపుగా 200 మందికి అధికారి క్రిష్ణ మూర్తితో కలిసి హెల్మెట్స్ పంపిణీ చేశారు.

పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-చెన్నూరు

ఖరీఫ్ - 2024 సీజన్ గాను పంటల నమోదు ప్రక్రియ మండలంలో ప్రారంభమైందని, రైతులు తప్పనిసరిగా తమ పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి. శ్రీదేవి తెలిపారు. రైతులు తమ గ్రామ పరిధిలోని రైతు సేవా కేంద్రాలను స్పందించా లన్నారు. ముందుగా మినుము పంట వేసిన రైతులు పంట 45- 50 రోజుల వయసులో ఉన్నందున త్వరితగతిన పంట నమోదు చేసుకోవాలన్నారు. చెన్నూరు మండలంలో ముళ్ళపల్లి, శివాలపల్లి, రామనపల్లి, రాచనాయపల్లి, దుగ్గినపల్లి, రెవెన్యూ గ్రామాల రైతులు మినుము పంటను నమో చేసుకోవాలన్నారు. పంట నమోదు చేసుకుంటే రైతులు పంట నష్ట పరిహారం, సున్నా వడ్డీ. పంట రుణాలు పొందవచ్చు అన్నారు. రైతులు దగ్గర్లో ఉన్న రైతు సేవ కేంద్రాల్లో ఎఇఒలను సంప్రదించాలని సూచించారు.

అర్హులకు న్యాయం చేయండి

ప్రజాశక్తి- కలసపాడు : ఆర్‌సిఎం ఎయిడెడ్ పో స్టులలో అర్హులైన వారికి న్యాయం చేయాలని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్‌రెడ్డి, ఏడి మునీర్‌కు ఆర్‌సిఎం అన్ ఎయిడెడ్ ఉపాధ్యాయులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ఆర్‌సిఎం ఎయిడెడ్ స్కూల్లో అన్ ఎయిడెడ్ టీచర్‌గా పని చేస్తూ అన్ని రకాల అర్హతలు కలిగి ఉన్న తమ న్యాయం చేయాలని, అర్హత లేని వారు తమను అడ్డుకుంటున్నారని, దీనిపై అధికారులు విచారించి త్వరితగతిన న్యాయం చేయాలని అన్ ఎయిడెడ్ ఉపాధ్యాయులు కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచారణ చేసి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

డిప్యూటీ డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

అన్న క్యాంటీన్‌ను పరిశీలిస్తున్న బిటెక్ రవి

అన్న క్యాంటీన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందులలోని నాలుగు రోడ్ల కూడలి గాంధీ సర్కిల్ వద్ద శరవేగంగా పూర్తవుతున్న అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను మంగళవారం టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి పరిశీలించారు. అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇచ్చిన ఎన్నికల హామీల్లో భాగంగా రూ.5కే భోజన పథకం అమలవుతుందన్నారు. ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా వంద అన్న క్యాంటీన్లను ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారన్నారు. అదేరోజు పులివెందులలో అన్నా క్యాంటీన్ ప్రారంభించడానికి కూటమి నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. అన్న క్యాంటీన్ ప్రారంభించడం వల్ల చుట్టుపక్కల గ్రామాల నుంచి పులివెందులకు వివిధ పనులపై వచ్చే ప్రజలు, కార్మికులకు చాలా మేలు జరుగుతుందని రవి పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తూగట్ల మధుసూదనరెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే సిఎం ధ్యేయం

ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారని టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బిటెక్ రవి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, కార్యకర్తలు తమ సమస్యలను వివరించి చేయూత పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. వచ్చిన ప్రజలతో ఆయన మమేకమై వారి సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడుతూ పరిష్కరించాలని తెలిపారు.

ఉన్నత పాఠశాలను పరిశీలిస్తున్న టిడిపి నేతలు

గదుల సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - వేముల

వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలను మంగళవారం టిడిపి నేతలు పరిశీలించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి పాఠశాలను పరిశీలించి, అక్కడ ఉన్న సమస్యలను ప్రధానోపాధ్యాయుడు నాగిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. 90 శాతం పనులు జరిగాయని నాగిరెడ్డి తెలిపారు. బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు ఆగిపోయాయని, గదుల కొరత ఉందని ఆయన వివరించారు. అసంపూర్తిగా నిలిచిపోయిన భవన నిర్మాణ పనులు పూర్తి చేయించాలని ప్రధానోపాధ్యాయుడు టిడిపి నేతల దృష్టికి తెచ్చారు. సమస్యను సిఎం, విద్యాశాఖ మంత్రి లోకేష్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్ల పార్థసారధిరెడ్డి హామీ ఇచ్చారు. మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు పెట్టాలని సూచించారు. విద్యా బోధన కూడా మంచిగా ఉండాలన్నారు.

నేడు, రేపు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

బుధ, గురువారాల్లో కడప నగరంలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా నాయకులు గండి సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని సాయి పరమేశ్వర కళాశాలలో విద్యార్థులతో కలిసి జిల్లా ప్లీనరీ సమావేశ కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో షరీఫ్, రఫీ, సలీం, నూర్ మహ్మద్, అభినయ్ పాల్గొన్నారు.

మైదుకూరు : ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లోకేష్ కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శులు వరుణ్, అజయ్, నాయకులు చింటూ, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఎస్సీ బాలికల హాస్టల్‌లో ఆ యూనియన్ సహాయ కార్యదర్శి ఎర్రంపల్లి అజయ్ కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో హాస్టల్ కమిటీ సభ్యులు వర్షిణి, శ్రీవిద్య, కళ్యాణి, మణికుమారి, లక్ష్మీదేవి, సాయి, పల్లవి, లక్ష్మి, మారుతి, కీర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

9,10 తేదీల్లో నీటి సరఫరా బంద్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఈ నెల 9,10తేదీల్లో దొమ్మరనంద్యాల మంచి నీరు వదిలే నీటి ట్యాంకును శుభ్రం చేస్తున్న సందర్భంగా ఆ రెండు రోజులు నీటి సరఫరా ఉండదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని నగర పంచాయతీ కమిషనర్ ప్రమోద్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటుకు సంబంధించిన రివర్ కన్వెక్షను చేయపోవడం వల్ల జమ్ము మడుగు ఎస్మెల్యే ఆదినారాయణరెడ్డి సూచనల మేరకు నీటి సరఫరాను నిలిపేసి శుభ్రం చేయనున్నట్లు తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయ రోడ్డు, అమ్మ వారిశాల వీధి, అంభాభవాని వీధి, ముచ్చట్లవీధి, చాకలివీధి, కుమ్మరి వీధి, మార్కాపు వీధి, ఓబన్నపేట వీధి, గడ్డవీధి, పలగాని వీధి, పక్కీరవాండ్ల వీధి, బెస్తవాండ్ల వీధి, దొంక వీధి, ముత్తులారు, రోటరీనగర్, సాయిబాబా కాలనీ, నేతాజీనగర్, ఎర్రపువారి కాలనీ, బ్యాంకు కాలనీ, దిగువపల్లెల కాలనీ, లక్ష్మినగర్, వెంకటేశ్వర కాలనీ, భాగ్యనగర్ కాలనీ, రామిరెడ్డిపల్లె రోడ్డు, పెద్ద పసుపుల మోటు, టీచర్స్ కాలనీ ప్రాంతాల్లో నిలిపేస్తున్నామన్నారు. ప్రజలు అవసరార్థం 94923 07944, 63024 78195, 82470 27014 నెంబర్లను సంప్రదించాలన్నారు.

నేటి నుంచి అంకాలమ్మ విగ్రహ ప్రతిష్టాపన

9న బండలాగుడు పోటీలు, బుర్రకథ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద రంగాపురం గ్రామంలో శ్రీ అంకాలమ్మ తల్లి నూతన దేవస్థానం, విగ్రహ, ధ్వజ, శిఖర, కలశ, నాగ ప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారం నుంచి జరుగనున్నాయి. గ్రామ స్తులు చందాలు వేసుకుని రూ.50లక్షలపైగా ఖర్చుతో దేవాలయాన్ని నిర్మించారు. బుధవారం రాత్రి పార్వతీపరమేశ్వరుల కల్యాణం బుర్రకథ, 8న రాత్రి వెళ్ళభజన గురువు సాంబశివుడు ఆధ్వర్యంలో గ్రామంలోని పిల్లలు నేర్చుకున్న బృందంచే గజ్జల పూజ కార్యక్రమం ఉంటుంది. 9న ఎద్దెద్దే బండలాగుడు పోటీలు నిర్వహిం చనున్నారు. ఏదైనా ఎడ్ల యజమానులకు బహుమతులు అందజేయనున్నారు. పోటీలకు యాంకర్‌గా చిరంజీవి వ్యవహరించనున్నారు. ఆ మేరకు గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

పెన్షన్ వెరిఫికేషన్‌తో లబ్ధిదారులకు తిప్పలు

ఒంటరి మహిళ, డప్పు కళాకారులు సర్టిఫికెట్ల కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి - చాపాడు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు పెన్షన్ తిప్పలు తప్పడంలేదు. గతంలో కంటే రూ.వెయ్యి అదనంగా పెంచి రూ.4వేలు అందజేస్తున్నారు. దీంతో పెన్షన్‌దారుల్లో సంతోషం వ్యక్తమైంది. అయితే ఒక నెల తిరగకముందే వారిలో అలజడి మొదలైంది. మైదు కూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ టిడిపి నాయకులు ఫిర్యాదు మేరకు నియోజ కవర్గ పరిధిలో ప్రతి ఒక్క పెన్షన్‌ను అధికారులు పునఃపరిశీలిస్తున్నారు. అం దులో భాగంగా అధికారులు అడుగుతున్న పత్రాలను చూపలేక పెన్షన్‌దారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గ పరిధిలో గత ప్రభుత్వ హ యాంలో అనర్హులకు పెన్షన్లు మంజూరు చేశారని, పూర్తిస్థాయిలో విచారణ జరిపి అనర్హులు ఉంటే తొలగించాలని ఎమ్మెల్యే జిల్లా ఉన్నత అధికారులను కోరారు. అందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీకి ఒక అధికారిని నియ మించి పెన్షన్ పత్రాలను తనిఖీ చేస్తున్నారు. రేషన్ కార్డులు, ఆధారపత్రాలు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, మరణ ధ్రువీకరణ పత్రాలు, వికలాంగ ధ్రువీకరణ పత్రాలు, డప్పు కళాకారుల ధ్రువీకరణ పత్రాలను అధికారులు అడుగుతున్నారు. ఒంటరి మహిళలకు గతంలో అధికారులు సర్టిఫికెట్లు జారీ చేసి పెన్షన్లు

ధ్రువీకరణ పత్రాల కోసం ఎదురుచూస్తున్న డప్పు కళాకారులు

మంజూరు చేశారు. ప్రస్తుతం వారిని మళ్లీ సర్టిఫికెట్లు చూపాలని పంచాయతీ కార్యదర్శులు కోరుతున్నారు. అయితే రెవెన్యూ అధికారులు ఒంటరి మహిళలకు సర్టిఫికెట్లు జారీ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అలాగే డప్పు కళాకారులకు సర్టిఫికెట్లు ఎవరు మంజూరు చేస్తారని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు మాత్రం తమకు ఆధారాలు ఉంటేనే పెన్షన్ అర్హులుగా గుర్తిస్తామని సూచిస్తున్నారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలు ఎవరు మంజూరు చేస్తారో తెలియక లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. చాపాడు మండల పరిధిలో 135 మంది డప్పు కళాకారులు పెన్షన్ పొందుతున్నారు వారు మంగళ వారం ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయం వచ్చి పత్రాలు మంజూరు చేయాలని కోరారు. అయితే తహశీల్దార్, ఎంపిడిఒ అందుబాటులో లేకపోవడం, అందు బాటులో ఉన్న సిబ్బంది సరైన సమాధానం ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు వెను దిరిగి వెళ్లిపోయారు. ఒంటరి మహిళలు తహశీల్దార్ అందుబాటులో లేకపో వడంతో అసహనం వ్యక్తం చేశారు. చాపాడు మండల పరిధిలో అభయహస్తం 160, డయాలసిస్ పెన్షన్‌లు 4, డప్పు కళాకారులు 133, వికలాంగులు 927, వృద్ధాప్య పెన్షన్‌లు 3,534, ఒంటరి మహిళలు 90, చర్మం కళాకారులు 6, చేనేత కార్మికులు 29, వితంతువులు 1,226, ఇతరులు 57 పెన్షన్‌లు ఉన్నాయి. ఉన్నతాధికారులు స్పందించి ఇప్పటికైనా నిజమైన అర్హులను గుర్తింపులో సమ స్యలను తొలగించాలని, అంతేకాకుండా అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సం బంధిత శాఖ అధికారులతో మంజూరు చేయించాలని వారు కోరుతున్నారు.

గత ప్రభుత్వంలో మితిమీరి భూ కబ్జాలు

భూ ఆక్రమణపై సమగ్ర విచారణ జరిపిస్తాం : ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

గత వైసిపి ప్రభుత్వంలో మితిమీరిపోయిన భూ కబ్జాలు, మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణ చేయిస్తామని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వెలమవారిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని భూ కబ్జాలు చేసి తవ్వుతున్న ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిని భూ బకాసురులు విచ్చలవిడిగా అన్యాక్రాంతం చేస్తూ.. తమ ఆధీనంలోకి తీసుకొని కోట్ల ఆస్తిని తమపరం చేసుకుంటున్నారని ఆరోపించారు. వెలమవారిపల్లె గ్రామ రెవెన్యూ పరిధిలోని 229 సర్వే నెంబర్‌లో 11.13 ఎకరాల రాళ్లగుట్ట, 230 సర్వే నెంబర్‌లో 29.12ఎకరాల చెరువు భూమిని ఆక్రమించి, పదుల సంఖ్యలో ప్రొక్లయిన్‌లు, వందల సంఖ్యలో టిప్పర్లు నిరంతరాయం పనిచేస్తున్నాయన్నారు. మట్టిని అమ్మేశారని తెలిపారు. ఇందుకు రెవెన్యూ అధికారులు పూర్తి అనుమతి ఉందన్నారు. ఈ విషయాన్ని సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతామన్నారు. పూర్తి విచారణ చేయించి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూమిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో బొజ్జా మైసూరారెడ్డి, తాళ్లపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి - చాపాడు

ప్రపంచ మానసిక ఆరోగ్య అవగాహన దినోత్సవం సందర్భంగా వైద్యులు శ్రీవాణి, కావ్య మాధురి, ఓబులేసు ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య అవగాహన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కవితా ప్రసన్న, జిల్లా ఎన్‌సిడిసిడి, ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి డాక్టర రమేష్ మాట్లాడుతూ మానసికంగా ఇబ్బంది పడేవారిని గుర్తించి ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితులు గమనిస్తూ వారిని మానసిక వైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేసేలా చూడాలన్నారు. మొబైల్ చూడటం వలన పిల్లల్లో వచ్చే శారీరక, మానసిక, రుగ్మతల గురించి వివరించారు. చాపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రపంచ మానసిక ఆరోగ్యం గూర్చి డాక్టర్ కవితా ప్రసన్న వివరించారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్య శాలలో ఇపి నెంబర్ 06లో మానసిక వైద్య సేవలకు కౌన్సెలింగ్ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి ఎం.రాఘవయ్య, ఆశా నోడల్ పర్సన్ సుకన్య, సూపర్‌వైజర్స్ బాబూరెడ్డి, సరస్వతి, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గౌస్ మొద్దీన్, పాఠశాల

మాట్లాడుతున్న జిల్లా మానసిక ఆరోగ్య అధికారి డాక్టర్ రమేష్

ఉపాధ్యాయులు, ఆర్‌బిఎస్‌కె మేనేజర్ నవీన్, సైక్రియాలజిస్ట్ శిల్పా, రాధిక, సోషల్ వర్కర్ భాస్కర్, సుమన్ బాబు, కేస్ వర్కర్ పవన్‌కుమార్, ఎంఎల్ హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి అందరూ సహకరించాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె మండల అభివృద్ధి, సంక్షేమం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి పని చేయాలని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైఎస్ఆర్ సభా భవనంలో ఎంపిపి లక్ష్మి గాయత్రి అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఆయా శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అవినీతిపై ఫిర్యాదు చేస్తే విచారణ చేయిస్తామన్నారు. త్వరలోనే వేంపల్లెలో ఆర్‌టిసి బస్టాండ్‌ను ప్రారంభిస్తామన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేకదృష్టి పెట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. తాగునీటి మోటర్లకు విద్యుత్ లైన్ వేసి టౌన్ ఫీడర్ కరెంటు సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో ఎం రాజేంద్రప్రసాద్, రోడ్డు భవనాల శాఖ ఎఇ వెంకటరమణ, ఎంపిటిసిలు భారతి, కటిక చంద్ర శేఖర్, పఠాన్ రహంతుల్లా, రైతు బజార్ ఎస్టేట్ మేనేజర్ రుచిత మాటా డారు. సమావేశంలో ఎంపిడిఒ సంపతి దివిజా, అగ్రికల్చర్ ఎడి అంబవరం ప్రభాకర్‌రెడ్డి, సిఐ చాంద్‌బాషా, విద్యుత్ శాఖ ఎడి శ్రీకాంత్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గెస్ట్ ప్యాకల్టీ హోదాను మార్చాలి

ఆర్జీయూకేటీ పరిధిలోని నాలుగు ట్రిపుల్‌ఐటిల్లో పనిచేస్తున్న గెస్ట్ ప్యాకల్టీలకు డిజిగ్నేషన్ మార్చాలని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డిని ఆర్జీయూకేటీ కాంట్రాక్టు టీచింగ్ ప్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్‌హుసేన్ కోరారు. మంగళవారం కాంట్రాక్టు టీచింగ్ ప్యాకల్టీ గెస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పులివెందులలో ఎమెల్సీ రాంగోపాల్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చేస్తే జైలుకే..!

- జిల్లా ఉప వైద్యాధికారి శాంతికళ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

వైద్యశాలల్లో లింగ నిర్ధారణ చేస్తే డాక్టర్ సర్టిఫికేట్ రద్దు చేసి జైలుకు పంపిస్తామని జిల్లా ఉప వైద్యాధికారి పి.శాంతికళ హెచ్చరించారు. స్థానిక క్యాంబెల్ వైద్యశాలను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా శాంతికళ మాట్లాడుతూ ఆసుపత్రిలో స్కానింగ్ కేవలం బిడ్డ ఎదుగుదలకు మాత్రమే ఉపయోగించాలన్నారు. స్కానింగ్ చేశాక తల్లిదండ్రులకు ఆడ, మగ అనే శిశువను క్లారిటీగా చెప్పొద్దన్నారు. బిడ్డ ఎలా ఉందనేది మాత్రమే చెప్పాలన్నారు. వైద్యులకు ఆమె మరికొన్ని సూచనలు చేశారు.

పారుతున్న మురుగు - పట్టని అధికారులు

ప్రజాశక్తి - పెద్దముడియం

మండలంలోని ఎన్.కొట్టాలపల్లి గ్రామంలో వీధుల గుండా మురుగునీరు తాండవిస్తోంది. ఈ మురుగు నీటి వల్ల వచ్చే దుర్గంధాన్ని భరిం చలేకున్నామని స్థానికులు వాపోతున్నారు. సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో ముగరు నీరంతా రోడ్లపైన చేరి దోమలకు నిలయాల వుతున్నాయిన, రోగాలకు కేంద్రాలుగా మారాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మురుగు కాలువలపై బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పంచాయతీ కార్యదర్శిని పలమార్లు కోరినా పట్టిం చుకోలేదని స్థానికులు తెలిపారు. వెంటనే సంబంధిత అధి కారులు మురుగునీటి సమస్యను పరిష్కరిం చాలని ప్రజలు కోరుతున్నారు.

వీధిలో పారుతున్న మురుగు నీరు

పేరు మార్పు

వైఎస్‌ఆర్ కడప జిల్లా యర్రగుంట్ల మండలం, యర్రగుంట్ల గ్రామం క్రిస్టియన్ లైన్, డోర్ నెం 6/227 కాపురస్తుడైన కదిరి అంకయ్య తండ్రి కదిరి దేవరాజు అను నేను ఈ దినము నుండి నా పేరును కదిరి జాన్‌గా మార్చుకోనడమైనది.

అధ్వానంగా వేంపల్లె రోడ్డు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

రోడ్డుపైనే ఉంచిన చెత్తా చెదారం

ఎర్రగుంట్ల నగర పంచాయతీ అభివద్ధిలో భాగంగా స్థానిక వేంపల్లి రోడ్డులో ఇరువైపులా మరుగు కాలువలను శుభ్రం చేస్తూ, అందులోని చెత్త చెదారం అక్కడే ఉంచారు. ఈ చెత్తచెదారం నుంచి వస్తున్న దుర్గం ధాన్ని చుట్టుపక్కల నివాసాలు ఉంటున్న ప్రజలు భరించలేకున్నారు. పాదా చారులకు చాలా ఇబ్బందికరంగా ఉంది. అంతేకాకుండా ఇక్కడ పందుల సమూహాలు విలయతాండవం చేస్తున్నాయి. చెత్తాచెదారం రోడ్డు మీద ఉంచడం వల్ల అనేక రోగాలతో బాధపడుతున్నామని ఆ ప్రాంతవాసుతు అల్లాడిపోతున్నారు. వారం రోజుల నుంచి ఆ దిబ్బలను తొలగించలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు పిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
O.S.No.27/2022

పొన్న శ్రీనివాసులు S/o వెంకట రామయ్య, 46 సం॥లు, హిందూ, డి.నెం.3/57, ప్రకాష్ నగర్, వై.ఎం.ఆర్.కాలనీ, ప్రొద్దుటూరు, కడపజిల్లా ...వాది

VS

చింతకుంట వెంకట సుబ్బయ్య, S/o బాల సుబ్బన్న, 50సం॥,హిందూ, ఎఫ్-28, ఆర్‌టిపిపి. వి.వి.రెడ్డి నగర్, కలమల్ల గ్రామం, యర్రగుంట్ల మండలం, కడప జిల్లా ...ప్రతివాది

దావా సమను

పై నెంబరు దావాను దావా ప్రోనోటు బాకీ మొత్తం రూ.3,68,399=00లు వసూలు కోరి ప్రతివాది అయిన మీ పైన పై కోర్టులో దావాను దాఖలు చేసి ఉన్నారు. అట్టి దావాలో మీరు హాజరు అగుటకుగాను **30/08/2024**వ తేదీన వాయిదా ఉంటున్నది. సదరు వాయిదా నాడు పై కోర్టులో ఉదయం 10.30 గంటలకు నేరుగా గాని,వకీలు ద్వారా గాని ఏ వైన ఆక్షేపణలో ఉన్న యెడల తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున ఎక్సపార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది : 30/08/2024

By order of the court

Sri **G.SRINIVASULU**,B.Com.,B.L.,
Advocate, Proddatur

IN THE COURT OF THE HON`BLE 3RD ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA.
O.S.No.261 of 2024.

Between:
Bommisetty Sreenivasulu, Son of B.Pedda Eswaraiah @ Eswaraiah, aged about 55 years Hindu, working as Work Inspector, in Kadapa Municipal Corporation, Kadapa City, r/at D.No.100/31, Viswanathapuram, Kadapa City. Cell No.9885983561. ...Plaintiff

And

Palur Sreenivasulu, Son of P.Venkatesu, aged about 51 years Hindu, working as Govt. Teacher, APSWR School & Junior College, Maluguru, Hindupur, Anantapuram District, r/at D.No. 1/2384, Housing Board Colony, Kadapa City, Cell No.9949363272. ...Defendant

ప్రతివాదికి నోటీసు

ఇందు మూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాది హాజరు నిమిత్తము తేదీ19-8-2024 ఉదయం. 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

యం. సురేష్ కుమార్
అడ్వకేటు, కడప. సెల్ : 9440673990.

ఇఇ భరణిని సన్మానిస్తున్న విద్యుత్ కార్మికులు

విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - మైదుకూరు

విద్యుత్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మైదుకూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరణికి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. స్థానిక ఇఇ కార్యాలయంలో మంగళవారం యూనియన్ నాయకులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా తమ డిమాండ్లను తీర్చాలని వినతిపత్రంలో కోరారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడ్ని రెగ్యులర్ చేయాలన్నారు. 2022 పిఆర్‌సి ప్రకారం వేతనం అరియర్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తూ మృతి చెందిన కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించి వారిని ఆదుకోవాలని కోరారు. కార్మికుల ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఇఇ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ సుజన్, డివిజన్ సెక్రెటరీ కొండయ్య పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు రక్ష

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మాట్లాడుతున్న ఐసిడిఎస్ సిడిపిఒ శ్రీలత

తల్లిపాలే బిడ్డకు రక్ష అని పులివెందుల ఐసిడిఎస్ సిడిపిఒ శ్రీలత పేర్కొన్నారు. సింహాద్రిపురం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆమె గర్భిణులు, బాలింతలకు తల్లిపాల విశిష్టత, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణులు, బాలింతలు, చిన్నారుల కోసం పౌష్టికాహారాన్ని అందిస్తున్నాయని తెలిపారు. ఈ పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొంతమంది పౌష్టికాహారం తీసుకోకపోవడంతో పుట్టబోయే బిడ్డ అనారోగ్యంగా జన్మిస్తుందన్నారు. సూపర్వైజర్ వసంతకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చాపాడు : పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమతమని ఐసిడిఎస్ సిడిపిఓ సావిత్రమ్మ సూచించారు. చాపాడు అంగన్వాడీ -2లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి ముర్రు పాలు పట్టించాలన్నారు. దీంతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. 6 నెలలు నిండిన చిన్నారులకు తల్లి పాలతో పాటు అంగన్‌వాడి కేంద్రాలలో అందించే అనుబంధ పోషకాహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శుభరత్నమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని వైఎంఆర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి నల్లబల్లి హిమబిందు సూచించారు. సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (సిర్డ్స్) ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. సిర్డ్స్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, డిపిఎంఒ శివశంకరయ్య, సూపర్వైజర్ రాజారత్నం, హెచ్‌వి సిద్దారెడ్డి, హెల్త్ సెక్రటరీలు, ఆశాలు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పక చేసుకోవాలి

ప్రజాశక్తి - చక్రాయపేట

పంట నమోదు చేస్తున్న వ్యవసాయాధికారులు

ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వ్యవసాయ, ఉద్యాన, మల్బరీ పంటలను రైతులు తమ రైతు సేవ కేంద్రాల్లో నమోదు తప్పక చేయిం చుకోవాలని ఎఒ నవంత్‌బాబు సూచించారు. మారెళ్ళమడక గ్రామ పరిధిలో విఎఎ అంజలి వరి పంట నమోదు చేస్తున్న ప్రక్రియను మంగళవారం ఆయన పరిశీలించారు. వరి పంటలో కాలిబాటలు తీసుకుంటే కలిగే ఉపయోగాలను, వరి నారు కొనలు తుంచి నాటడం వల్ల కాండం కత్తిరించు పురుగును నివారించవచ్చునని వివరించారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : PRODDATUR
O.S.No. 665/2021

Bitni Mohammad Jubair Khan, aged about 27 years, son of Shakir Alikhan, Muslim, Business, residing at D.No.22/335, Moulana Azad Street, Proddatur Town, Kadapa District. ...Plaintiff

Vs

Posina Padmavathi (died her legal heirs)
02. Rajabathula Kalyani, aged about 40 years, wife of R.V.K.Chakravathi, Hindu, House wife, residing at 29/152-F-14, SBI Colony, Kadapa town and district. ...Defendant No.2

దావా సమను మరియు నోటీసు

ఈ నెంబరు దావాలోని పోసిన పద్మావతి గతించినందున ఆమె వారసుల పైన ప్రామిసరీ నోటు నిమిత్తం బాకీ రాకోరి వాది, 2వ ప్రతివాది అయిన మీ పైన దావా దాఖలు చేసి ఉన్నారు. అట్టి దావాతో పాటుగ మీ తాలూక చెందిన బ్యాంక్ ఆఫ్ బరోడా,కడప (ఏడు రోడ్లు) శాఖ, కడప జిల్లా నందు జమ ఉన్నదని అట్టి మొత్తమును జప్తు చేయమని కోరుచూ ఐఏ నెం.1004/2021గల పిటిషన్‌ను కూడ దాఖలు చేసి ఉన్నారు. అట్టి దావాలోని మరియు పిటిషన్‌లోను 2వ రెస్పాండెంట్ /ప్రతిపవాది అయిన మీకు 23-8-2024 నాడు వాయిదా ఉంటూ ఉన్నది. అట్టి తేదీనాడు ఉదయం గం.10.30ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది.లేనంతట మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా తేది.23-8-2024

//By Order of the Court//

పి.చంద్రశేఖర్
అడ్వకేట్,
ప్రొద్దుటూరు. సెల్:9866635497